# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 8.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## కాంగ్రెస్ ఎంపీలకు అధిష్ఠానం విప్ జారీ

**హైదరాబాద్, ఆగస్టు 7:** పార్లమెంట్‌లో వచ్చే వారం కీలకమైన అంశాలు చర్చకు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ ఎంపీలకు విప్ జారీచేసింది. ఈనెల 10,11, 12 తేదీల్లో సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాల ని ఆదేశించింది. రాజ్యసభ కాంగ్రెస్ చీఫ్‌విప్ జైరాం రమేశ్ తమ సభ్యులకు మూడు లైన్ల విప్ జారీచే శారు. ఉదయం 11 గంటల నుంచి సభ ముగి సే వరకు సభ్య లందరూ సభలో ఉండి పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వా లని పేర్కొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులకు కూడా ఇదే విధమైన విప్ జారీచే శారు. వచ్చే వారం పార్లమెంట్‌లో విదేశీ విరాళాల చట్ట సవరణ బిల్లు చర్చకు వచ్చే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీ సుకున్నది. నియోజకవర్గాల పునర్విభజన సవరణ బిల్లును కూడా ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉన్నదని తెలిపింది.

# ఇంటి ముంగిటకే పౌర సేవలు

- మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాలనలోనూ మార్పులు
- ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి
- త్వరలో డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్
- పౌరుల డేటా భద్రతకు బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల జారీ
- రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ డిజిటల్ కనెక్టివిటీ
- "ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"లో మంత్రి శ్రీధర్ బాబు







త్వరలోనే రాష్ట్రంలో 'డిజిటల్ అసెంబ్లీ', 'డిజిటల్ కౌన్సిల్'ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా... ప్రజల ముంగిటకే చేర్చేలా ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీలకు పాలనలో పెద్ద పీట వేస్తున్నామన్నారు. గవ్ కనెక్ట్ (+ూఎషీఅఅవమ్), ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన "ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాలనలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.

**వాస్తవం : హైదరాబాద్**

త్వరలోనే రాష్ట్రంలో 'డిజిటల్ అసెంబ్లీ', 'డిజిటల్ కౌన్సిల్'ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా... ప్రజల ముంగిటకే చేర్చేలా ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీలకు పాలనలో పెద్ద పీట వేస్తున్నామన్నారు. గవ్ కనెక్ట్ (+ూఎషీఅఅవమ్), ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన "ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాలనలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. డిజిటల్ క్యాబినేట్, 20 ప్రభుత్వ శాఖలను ఒకే తాటిపైకి తెచ్చేలా రియల్ టైమ్ గవర్నమెంట్ డ్యాష్ బోర్డు, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ఛేంజ్, వాట్సాప్ ద్వారా పౌర సేవల డెలివరీ, మీ టికెట్ లాంటి ఎన్నో విప్లవాత్మక సంస్కరణల ద్వారా డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపామన్నారు. పౌరుల డేటా భద్రతకు పెద్దపీట వేసేలా త్వరలోనే బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల జారీకి శ్రీకారం చుడతామన్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు టీ ఫైబర్ ద్వారా హై-స్పీడ్ డిజిటల్ కనెక్టివిటీని అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పౌర సేవలను నేరుగా వారి ఇంటి ముంగిటకే అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిజిటల్ ఆఫీస్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పూర్తిస్థాయిలో పేపర్‌లెస్ అడ్మినిస్ట్రేషన్‌ను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎంవో చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్, మిత్రా సీఈవో ప్రవీణ్ పరదేశి, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎండీ జీవీఎల్ సత్య కుమార్, నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా సీఈవో డా. దేవేష్ త్యాగి, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అడిషనల్ సెక్రటరీ సౌరభ్ కె. తివారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు వివరాలను బహిరంగంగా ప్రదర్శించాల్సిందే

**విద్యాశాఖ డైరెక్టర్**



**హైదరాబాద్, ఆగస్టు 7:** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులకు సంబంధించి విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు వివరాలను అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా బహిరంగంగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. నోటీస్ బోర్డుపై తరగతి వారీగా ఫీజు వివరాలను ప్రదర్శించాల్సి ఉంటుందని, అలాగే పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పూర్తి ఫీజు వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. schooledu.telangana.gov.in పోర్టల్‌లో ఫీజు వివరాలను నమోదు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.ఫీజుల నిర్ణయానికి సంబంధించిన అన్ని పత్రాలను కూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. గవర్నింగ్ బాడీ సభ్యుల సంతకాలతో ఫీజు నిర్ణయ పత్రాలను సమర్పించడం తప్పనిసరి అని జీవో నంబర్ 1 రూల్ 16, 18 ప్రకారం ఫీజు నిర్ణయ పత్రాలు సమర్పించాలని వెల్లడించారు. ఫీజు వివరాలను నోటీస్ బోర్డు, వెబ్‌సైట్, పోర్టల్‌లో ప్రదర్శించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు హెచ్చరించారు. జీవో నంబర్ 1లోని రూల్ 11 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆదేశాల అమలును జిల్లా విద్యాశాఖ అధికారులు(డీఈవోలు), ప్రాంతీయ సంయుక్త విద్యా శాఖ అధికారులు(ఆర్జేడీలు) పర్యవేక్షించాలని విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు.

## విజయ్ విడాకుల కేసు వాపస్

**వెనక్కు తీసుకుంటున్నట్టు తెలిపిన భార్య సంగీత**

**చెన్నై:** తమిళనాడు సీఎం విజయ్ విడాకుల కేసులో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆయన భార్య సంగీత విడాకుల కేసును వెనక్కు తీసుకున్నారు. చెంగల్పట్టు కోర్టు విచారణకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సంగీత.. ఈ కేసును తాను కొనసాగించబోనని అందుకు గల కారణాలను తెలిపారు. దీంతో ధర్మాసనం కేసును ముగిస్తున్నట్టు పేర్కొంది. భవిష్యత్‌లో విడాకులు కోరే హక్కును సంగీతకు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజయ్ తనకు తెలియకుండా ఓ అగ్రనటితో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని.. ఈ విషయం తనకు 2021 ఏప్రిల్‌లో తెలిసిందని సంగీతన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. వారిద్దరి సంబంధం తనను మానసికంగా ఎంతో కుంగదీసిందని.. ఆమెతో సంబంధం ముగిస్తానని విజయ్ హామీ ఇచ్చినా.. మళ్లీ కొనసాగిస్తున్నాడని సంగీత వెల్లడించారు. విజయ్ కావాలనే తనను దూరం పెట్టాడని, ఆ నటితో కలిసి విదేశీ టూర్లకు వెళ్తున్నట్టు సంగీత పిటిషన్‌లో పేర్కొన్నారు.విజయ్ ప్రవర్తన, 2024లో సోషల్ మీడియాలో చెలరేగిన వివాదాల వల్ల తాను, తన ఇద్దరు పిల్లలు తీవ్ర మానసిక వేదనకు గురైనట్టు సంగీత వెల్లడించారు. అప్పట్లో ఈ ఆరోపణలు తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు రేపాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మూడు రోజుల ముందు ఏప్రిల్ 20న ఈ కేసు విచారణ జరగడం కూడా తీవ్ర ప్రభావం చూపింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం



చేయడంతో ఈ కేసుపై మరింత ఆసక్తి నెలకొంది. ఇప్పుడు సంగీత కేసు వెనక్కు తీసుకోవడంతో ఇద్దరూ కలిసిపోయారా లేదంటే మరేదైనా కారణం ఉందా అనేది తెలియరాలేదు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే

**ఒంటరిగానే పోటీ చేస్తాం**

**బీజేపీ చీఫ్ రాంచందర్ రావు**

**ఢిల్లీ:** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చిం చారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరి స్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారని చెప్పుకొచ్చారు.అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం



నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

## దిశ ఉపసంహరణ.. ఏపీలో మహిళలకు, చిన్నారులకు చీకటి రోజు

**వైఎస్ జగన్**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దిశ చట్టాన్ని ఉపసంహరించడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తప్పుబట్టారు. కేబినెట్‌లో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని ట్విటర్‌లో పేర్కొన్నారు.మహిళల భద్రతకు అండగా నిలిచిన సమగ్ర రక్షణ వ్యవస్థను రాజకీయ ఈర్ష్యతో నిర్వీ ర్యం చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొ న్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యా ప్తులో జాప్యం, న్యాయప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారంగా వైయస్సార్‌సీపీ 'దిశ' ను తీసుకొచ్చిందని తెలిపారు.నేరం జరగ కుండా నిరోధించడం నుంచి, నేరం జరిగితే వెం టనే స్పందించడం, బాధితులకు రక్షణ, వేగంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, చార్జిషీటు, ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వర న్యాయం వరకు ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించామని వెల్లడిం చారు. 2017లో మహిళలపై నేరాల దర్యాప్తుకు సగటున 156 రోజులు పట్టగా, 20 22 నాటికి అది 28 రోజులకు తగ్గించగలిగామని వివరించారు. 164 అత్యాచారం కేసులు, 378 లైంగిక నేరాల కేసుల్లో కేవలం 7 రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు చేశామని, తీవ్రమైన కేసుల్లో 51 శాతానికిపైగా నిందితులను 48 గంటల్లోపు అరెస్టు చేశారని పేర్కొన్నారు. దిశ రద్దు నిర్ణయాన్ని మంత్రివర్గం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, దిశను రక్షించాలి, మరింత బలోపేతం చేయాలని కోరారు.



# ఘనంగా శ్రీరామ హృదయం .. నగర సంకీర్తన



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం రోజున శ్రీరామ హృదయం అనే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు బిటుకూరి గోపాల ఆచార్యులు నగర సంకీర్తన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అపర రామానుజులు, పద్మభూషణులు పరమహంస పరివ్రాజ కాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్రం నవంబర్ 8వ తేదీ దీపావళి నాడు రానున్నది. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారు మన జాతికి అందించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ఎన్నో చెప్పలేము. శ్రీశ్రీశ్రీ స్వామి వారి సప్తతి సందర్భంగా రెండు మూడు కార్యక్రమాలను లోకక్షేమం కోసం నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు. అందులో ఒకటి "సత్సంగము" మన ప్రాంతాలలో ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటలకు శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం చేయాలి. ఆచార్యుల శ్రీసూక్తి వినాలి. ఇలా ఒక కార్యక్రమం.ఇది 29-07-2026 నుండి 26-10-2026 వరకు 90 రోజులు ఇంటింటా జరగాలని నిర్ణయం. "శ్రీరామ హృద యం".. యాంత్రికమైన ఈనాటి సమా జంలో మానవీయమైన విలువలను ప్రేమ, ఆప్యాయతలను వ్యక్తుల మధ్య పెంపొందించాలని, సఖ్యత, గౌరవం, స్నేహము కుటుంబాలలోను, సమాజంలోను పెంపొందించాలని కోరుకుంటూ వీటన్నింటికి ఆదర్శంగా ఉండే శ్రీరా మచంద్రుణ్ణి మన హృదయంలో నింపు కుంటూ, ఆయన హృదయంలో మనం దరం చేరి ఉండాలని ఆశిస్తూ చేసేది ఈ "శ్రీరామ హృదయం" అనే కార్య క్రమము నిర్వహించాలని తెలి యజే శారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మరి యు గోదా గోష్టి మహిళలు పాల్గొన్నారు.

### భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో

## కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులకు

# వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

**వాస్తవం : భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్/హానరేరియం ప్రాతిపదికన అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 114 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రొఫెసర్లు -10,అసోసియేట్ ప్రొఫె సర్లు - 21,అసిస్టెంట్ ప్రొఫెసర్లు -39, సీనియర్ రెసిడెంట్లు - 44 పోస్టులు ఉన్నాయి. అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, ఫార్మకాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియా ట్రిక్స్, డెర్మటాలజీ, సైకియాట్రీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, నేత్ర వైద్యం, ఆర్థోపెడిక్స్, ప్రసూతి-స్త్రీరోగాలు, రేడియాలజీ, అనస్థీషియా, రెస్పిరేటరీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభా గాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ పత్రాలు, ప్రచురణల వివరాలతో ఈ నెల 17న ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులను

# త్వరితగతిన చేపట్టాలి

**బోడుప్పల్ సర్కిల్, పోచారం డివిజన్ అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ భేటీ**



**మేడిపల్లి : వాస్తవం :** బోడుప్పల్ సర్కిల్ మరియు పోచారం డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శుక్రవారం జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఈఈ రమేష్ బాబులను కలిసి చర్చించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రాధాన్యతనిచ్చి త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బి. కళ్యాణ్, కర్రె రాజేష్, తుంగతుర్తి రవి, నాగారం కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత మహిళ కార్మికులకు సన్మానం



**వాస్తవం: మోత్కూర్**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చేనేత మహిళా కార్మికులు కొక్కుల వరలక్ష్మి, బండారి జయమ్మ, దోర్నాల వసంత, మహేశ్వరం సుజాత, పాలపాట లావణ్యలను సన్మా నించారు .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చాడ మంజుల మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,స్వదేశీ భావనకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ పట్టణ అధ్యక్షులు పోచంసోమయ్య బిజెపి పట్ట ణ నాయకులు బద్దం మహేందర్ రెడ్డి, అన్నెపు సత్య నారాయణ, బిరుదు శ్రీను, నేతన్నలు పసునూరి సురేష్, నారాయణ ,పెండెం. రాజారాం ,మంచు. లక్ష్మయ్య, వంగూరి. బాల రాజు, చిందం. చంద్రమౌళి, బండారి. వాసుదేవ్, రేగోటి సత్య నారాయణ, యాదగిరి, బండారి. వాసుదేవ్ పాల్గొన్నారు.

# గాల్లో పేద విద్యార్థుల ప్రాణాలు

## షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో తీవ్ర నిర్లక్ష్యం

### మూడంతస్తుల భవనంపై విద్యార్థుల ప్రమాదకర ఆటలు

### అధికారుల పట్టింపు లేదు

**వాస్తవం : జైపూర్**




మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థుల భద్రతను అధికా రులు పూర్తిగా విస్మరించారు. దీంతో ఇక్కడ చదువుతున్న పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. గతంలో ఉన్న శాశ్వత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులను తాత్కాలిక ఏర్పాటుగా స్థానికంగా ఉన్న ప్రైవేట్ మూడంతస్తుల అద్దె భవనంలోకి మార్చారు. కానీ ఆ భవనం వసతి గృహానికి అనుకూలంగా లేకపోగా, కనీస ప్రాథమిక సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు లేవు. పైగా అధికారులు, వార్డెన్ల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో ఇష్టారీతిన విద్యార్థులు తిరుగుతూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.

**టెర్రస్ పై ప్రాణాలతో చెలగాటం**

మూడంతస్తుల భవనం పైకప్పు అంటే టెర్రస్ చుట్టూ ఎలాంటి రక్షణ గోడలు, ఇనుప కంచెలు, సెక్యూరిటీ నెట్స్ లేవు. అయినా విద్యార్థులు అక్కడ బంతితో ఆడుకుంటూ, పరిగెడుతూ కనిపిస్తున్నారు. కిందకు చూస్తే సుమారు 30 అడుగుల లోతు ఉంటుంది. ప్రమాదవశాత్తూ కాలు జారినా ప్రాణాపాయం తప్పదు. ఇంత ప్రమాదం ఉన్నా వారిని అదుపు చేసే వార్డెన్, సెక్యూరిటీ ఉండకపోవడం, రాత్రి పూట కూడా వార్డెన్ వసతి గృహంలో అందుబాటులో ఉండడం లేదని, భోజనం, నీరు, పరిశుభ్రతలో కూడా తీవ్ర లోపాలు ఉన్నాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

**సొంత భవనం ఫైల్‌లకే పరిమితం**

ప్రభుత్వం ప్రతి ఏటా వసతి గృహాల అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెబుతున్నా, జైపూర్ లో మాత్రం నూతన భవన నిర్మాణం ఇప్పటి వరకు కాగితాలకే పరిమితమైంది. అద్దె భవన యజమాని కూడా "భద్రతా ఏర్పాట్లు చేయండి" అని పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని సమాచారం.జిల్లాలోని ఇతర వసతి గృహాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని, ఫిర్యాదులు వచ్చినా తాత్కాలిక తనిఖీలతో సరిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్లక్ష్యంపై వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు స్పందించి బాధ్యులైన వార్డెన్, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక భవనానికి వెంటనే రక్షణ గోడలు, సెక్యూరిటీ నెట్స్ ఏర్పాటు చేయాలని, నూతన భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరుతున్నారు. డిమాండ్లు నెరవేరని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. ప్రభుత్వం "బడుగు బలహీన వర్గాల విద్య" అని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న తీరు అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది.

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు**

**వాస్తవం : బెజ్జంకి, ఆగస్టు 7**

హర్ ఘర్ తిరంగా యాత్రను బెజ్జంకి మండలంలో విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ బెజ్జంకి మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు, తిరంగా యాత్ర, జాతీయ జెండా పంపిణీ, ఆగస్టు 10 నుండి 14 వరకు చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికపై మండల అధ్యక్షుడు కొలిపాక రాజు అధ్యక్షతన ముఖ్యమైన మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఇంచార్జ్ ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తిని ప్రతి ఇంటికి చేర్చే గొప్ప కార్యక్రమమే హర్ ఘర్ తిరంగా అని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 10 నుంచి 14 వరకు నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించి భారత మాత గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ ఐక్యతకు, సమగ్రతకు, త్యాగానికి ప్రతీక అని అన్నారు. ప్రతి గ్రామంలో తిరంగా యాత్రలు నిర్వహించి దేశభక్తి భావాన్ని ప్రజల్లో మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త కనీసం పది కుటుంబాలకు జాతీయ జెండాను అందించి వాటి ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై గర్వంగా తిరంగాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య మండల, నాయకులు దొమ్మతి రాములు, బోయినపల్లి అనిల్ రావు, గైని రాజు,సంగా రవి,కల్లెపల్లి ఉపసర్పంచ్ బుర్ర వినీత్ కొత్తపేట రామచంద్రం, వడ్లూర్ సాయిలు, నూనె అంజన్న దొడ్డ ప్రశాంత్, జగన్, వడ్లూర్ శ్రీనివాస్, జెల్ల అనిల్, బుర్ర కిషన్, లొనే నర్సింగం, పులి శ్రీకాంత్ మరియు గ్రామస్థాయి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు ఘనంగా సన్మానం



**వాస్తవం : బెజ్జంకి , ఆగస్టు 7**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేసారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ రాట్నంపై నూలు పోగులు వడుకుతు స్వాతంత్ర్య సముపార్జనకు అత్యంత ప్రాధాన్యత చేనేతకు ఇచ్చారని అన్నారు. చేనేతలో ప్రతి నూలు పోగులో చేనేత కార్మికుల కృషి ఉంటుందని,చేనేత ప్రతి రంగులో భారతదేశ సాంప్రదాయాలు దాగి ఉన్నందున చేనేత కు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కర్వేణి పోచయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,వార్డు సభ్యులు బోనగం రమేష్, పూర్మా నారాయణ రెడ్డి,ఇప్పిల్ల పర్శ రాములు,సంగ రమేష్,గుండారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్,రవి,బోనగిరి శ్రీనివాస్,ఐకోల్ల రాజలింగం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బోనాల సంబరాలు



**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అందంగా సాంప్రదాయ వస్త్రాధారలతో పోతు రాజుల వేశధారణలతో డప్పు చప్పుళ్లతో నృత్యాలతో స్థానిక మహంకాళి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో బోనాలతో నైవే ద్యాలు సమర్పించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,వార్డ్ కౌన్సిలర్ దూడం రజని-శ్రీనివాస్, చిలుక నారాయణ, బూట్ల మోహన్, పాఠ శాల ఉపాధ్యాయులు నందిని, లావణ్య, లక్ష్మీనరసింహస్వామి, వేద ప్రకాష్ జోషి, కరుణ,రూప, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించిన ముద్దంగుల తిరుపతి



**వాస్తవం : శేర్లింగంపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ఓటరు క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి మియాపూర్ డివిజన్ల పరిధిలో పలు ప్రాంతాలలో(ఎస్ ఐ అర్ ) సర్ జరుగుతున్న ఓటరు ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ .రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అర్హత కలిగిన ఓటర్లు తప్పనిసరిగా భాగస్వామి కాగలరని కోరారు. బి ఎల్ ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును ఓటు హక్కును పరీక్షించుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒక వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బి ఎల్ వోలు కృషి చేయాలని నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరులు ఓటర్లుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొం టూ స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కా ర్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి టి పీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యద ర్శులు వీర మల్ల వీరేందర్ గౌడ్ ఉయ్యూరు శ్రీదేవి మాజీ వార్డ్ కమిటీ మెంబర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నె నరేందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కాలిన వాసులు సామి రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, సైని రెడ్డి మోహన్ రెడ్డి ,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190


మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేయాలి

**వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి దానికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఎన్ పిడీసీ ఎల్, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభి వృద్ధి పనులను అధికారులు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. కార్మికుల సంఖ్యను మరింత పెంచి.. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన నూతన గోశాల పనులపురోగతిపై అడిగి తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు.గుడిచెరువు అభి వృద్ధి, సుందరీకరణ పనుల్లో మిగతా వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై పర్యాటక శాఖ, వేములవాడ మున్సిపల్ శాఖ అధికారులకు సూచనలు చేశారు.శ్రీ బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిపై ఆరా తీశారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణ తుది దశ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ టవర్ల నిర్మాణ పనులను త్వరితగతిన మొదలు పెట్టాలని సూచించారు. జిల్లా వైద్య కళాశాల, బాలుర, బాలికల హాస్టల్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సిరిసిల్లలో కోర్టు సముదాయ పనులు షెడ్యూల్ ప్రకారం చేయాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ భీమ్లానాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్ పీడీసీఎల్ ఈఈ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వీటీఏడీఏ, మిషన్ భగీరథ గ్రిడ్ ఇఇ ముజాహిత్ అన్వర్ ఉన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణిపై విస్తృత అవగాహన కల్పించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రభుత్వ పని దినాల్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలందరికీ తెలిసేలా క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలతో శుక్రవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సమీక్షలో డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డిఓ లు శ్రీధర్ బాబు, కెవిఎస్ బి కుమారి, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం

**ఆరోగ్యశ్రీ పథకం మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితం**

**ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ హనుమకొండ జిల్లా ఇంచార్జి**



**వాస్తవం, హనుమకొండ, ఆగష్టు 07:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గుండె జబ్బు పిల్లలకు ఉచిత ఆపరేషన్ల కోసం చేసిన పోరాట ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఆగస్టు 7 ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా ఏపూరి వెంక టేశ్వర రావు మాదిగ హాజరై మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంద కృష్ణ మాదిగ మాత్రమే మానవ దృక్పథంతో సమాజంలోని అన్ని వర్గాల కోసం పోరాటం చేశారని ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పైన గుండె జబ్బు ఉన్న చిన్న పిల్లలకు ఉచిత ఆపరేషన్లు చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేశారు పోరాటంలో చిన్న బిడ్డ శోభన్ మృతి చెందారు ఆ బిడ్డ శవాన్ని ఎత్తుకొని మందకృష్ణ మాదిగ ట్యాంక్ బండి మీద కూర్చొని చిన్న బిడ్డలకు ఉచిత గుండె ఆపరేషన్లు చేసే వరకు ఇక్కడ నుండి కదలమని చెప్పి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వల్ల ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చి మందకృష్ణ మాదిగ తో మాట్లాడి హైదరాబాద్‌కు తరలివచ్చిన గుండె జబ్బు ఉన్న పిల్లలకు నేడే ఉచిత ఆపరేషన్లు చేపిస్తానని ఆనాడు మాట ఇచ్చి కార్పొరేట్ హాస్పిటల్లో ఆపరేషన్లు చేయించారని. గుండె జబ్బు ఉన్న చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు చేయడం వల్ల వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ ఏర్పడిందని దాని కారణంగా పేదల కోసం ఉచిత ఆపరేషన్ల కోసం తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అనే ఒక పథకాన్ని తెస్తుందని దానికి కారణం మంద కృష్ణ మాదిగ చేసిన గుండెజబ్బు పిల్లల ఉచిత ఆపరేషన్ల పోరాట మని వైయస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని తెలిపారు. అంతే కాకుండా వికలాంగుల కోసం పోరాటం చేసి ఈనాడు వికలాంగులు 4016 లు పెన్షన్ అందుకోవడానికి కారణం మందకృష్ణ మాదిగని, వృద్ధులు, వితంతుల కోసం పోరాటం చేసి వారికి పెన్షన్ 2016 రావడానికి కారణం మంద కృష్ణ మాదిగ వితంతువుల కోసం ఒంటరి మహిళల కోసం పోరాటం చేసి వారికి కూడా పెన్షన్ 2016 లు రావడానికి కారణం మంద కృష్ణ మాదిగ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో -ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ,ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ,ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ, జేరిపోతుల సారంగపాణి మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు మంద స్వరాజ్ మాదిగ,జేరిపోతుల సతీష్ మాదిగ,బొక్క రాజేష్ మాదిగ, ఎర్ర రాము మాదిగ, రేణుకుంట్ల రాజేందర్ మాదిగ,ఇమ్మడి రాజీవ్ మాదిగ, సుంచు కార్తీక్ మాదిగ, గడిపె ప్రభాకర్ మాదిగ, గద్దం విక్రమ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆషాఢమాస బోనాల పండుగ వేడుకలు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆషాఢమాస బోనాల పండుగ నిర్వహించారు. పోతురాజు వేషధారణలు, జానపద ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కాపిల్ల శంకర్, ఉప సర్పంచ్ ఎద్ల హరీష్,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మోరె కుమార్, రమ్య, అంగన్ వాడీ టీచర్ గంగజల,ఆయా సరిత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే




**వాస్తవం : మోత్కూర్**

మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా 6వ వార్డు రాజన్న గూడెంలో డైర్ పర్సన్ గడ్డం. స్వప్న మాట్లాడుతూ వర్షం నీరు టైర్స్, పాత వస్తువులలో నిలువకుండా చూసు కోవాలని ఎందుకంటే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కూడా వార్డు ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించారు.అలాగే మిగతా వార్డులో కూడా గౌరవ కౌన్సిలర్లు డ్రై డే ఫ్రైడే నిర్వహించి వార్డు ప్రజలకు తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు.

### అతిథులకు శాలువాలు కప్పే బదులు

# నేతన్నలు నేసే వస్త్రాలు వాడాలి

**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన మంత్రి పొన్నం**



**వాస్తవం : హుస్నాబాద్ :**

ప్రత్యేకమైన కార్యక్రమాలలో అతిథులకు శాలువాలు కప్పే బదులు నేతన్నలు ఉత్పత్తి చేస్తున్న వస్త్రాలు వాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మార్కండేయ ఆలయంలో స్వామిని దర్శించుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. చేనేత వస్త్రాలు ధరిస్తామని పద్మశాలి సంఘం నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు, నాగరికతకు, వస్త్రాల అలంకరణకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలలో శాలువాలు బంద్ చేసి నేతన్నలు ఉత్పత్తి చేసే వస్త్రాలు వాడాలని ప్రతిజ్ఞ చేయించారు. దీనివల్ల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు నేతన్నలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఉపాధి అవకాశాలు పెంచిందని పేర్కొన్నారు. హ్యాండ్ లూం తో పాటు పవర్ లూం క్లస్టర్లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పవర్ లూం పెట్టాలనుకునే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, నేతన్నలకు, చనిపోయిన కార్మికులకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. మహిళలకు ఆకుపచ్చ రంగు ఎరుపు బార్డర్ ఉన్న చీరలు నేతన్నలు నేస్తున్నారని వీటిని మహిళలకు త్వరలోనే అందిస్తామన్నారు. దేవాదాయ శాఖలో పాలిథిన్ శాలువాలు వాడకుండా నేతన్నలు తయారు చేసినవి మాత్రమే వాడే లాగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం చేనేత రంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేనేత కార్మికుల సంక్షేమం ఉపాధి భద్రత ఆదాయ వృద్ధి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్నివేళలా చేనేత కార్మికులకు అండగా నిలుస్తుంది అన్నారు. చేనేత రంగం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి చేనేత కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

### ఆర్టీఐ భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా

# మార్కపురి శివప్రసాద్



**వాస్తవం : భూపాలపల్లి:**

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా మార్కపురి శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంస్థ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురస్రవంతి, జిల్లా అధ్యక్షుడు తోట సురేష్, జిల్లా కన్వీనర్ కాసాని దేవేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిస్వార్థంగా, అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు మండల స్థాయిలో కమిటీలను బలోపేతం చేసి సంస్థ విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరాలి : బీజేపీ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆసాని లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసాని లింగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి ఆసాని లింగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రవిశంకర్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి దాసరి పూర్ణిమ, జిల్లా కార్యదర్శి స్రవంతి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాలో సాయి కిరణ్‌లను శాలువాలతో సన్మానించారు.

# బంగారమ్మ ఆలయంలో ఎస్పీ శ్రీనివాస ప్రత్యేక పూజలు

**ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి**
**మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు**





**వాస్తవం : మనోహరాబాద్ :**

మనోహరాబాద్ మండలంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో శుక్రవారం ఎస్పీ డీ.వి శ్రీనివాస్,డీఎస్పీ నరేందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటీసీ పరిశ్రమ సహకారంతో బంగారమ్మ ఆలయ పరిసరాల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.అలాగే కళ్ళకల్, కూచారం చౌరస్తాలోని బ్లాక్ స్పాట్ లను గుర్తించి పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జీఎంఆర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐలు వెంకట్ రాజ్,సందీప్ రెడ్డి,ఎస్ఐ సుభాష్ గౌడ్,ఐటీసీ పరిశ్రమ మెంబర్ ఆనంద్,పాలకవర్గ సభ్యులు, నాయకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ఆదివాసీ సంఘాల పిలుపు**



**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ఆదివాసి సంఘ నాయకులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాస సంఘం నాయకులు పెందూర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. కాసిపేట మండలంలోని ప్రతి ఒక్క ఆదివాసి తమ సాంస్కృతి సాంప్రదాయాలతో డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ.. తమ సాంస్కృతిని ప్రపంచానికి తెలియజేస్తూ ఆగస్టు 9న ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో కులమత భేదాలకు తావు లేకుండా ఆదివాసి జెండాలను ఎగురవేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మంగ శ్రీకాంత్, పెంద్రం ప్రభాకర్,కుశీరం జనార్ధన్,సేద్మాకి రాధ,మడవి మధుకర్,పెంద్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడమాస బోనాల పండుగ

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆషాడమాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు బోనంతో పోతరాజు వేషధారణతో నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుతో దేవతలకు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస మధు, ఉపాధ్యాయురాలు శైలజ, పద్మ, లాస్య, నీలిమ, గీత, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం**

**వాస్తవం : హుస్నాబాద్ :**





ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఎందుకోసం బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు విధిగా నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంగా చెప్పారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్స్, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమం ప్రత్యేకతను తెలియజేస్తూ మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే గొప్ప వరం ప్రకృతి సమతుల్యంగా ఉంచుకోవడం. అందుకుగాను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలియజేశారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడే వాళ్ళం అవుతామన్నారు. ప్ర కృతి విపత్తులు, వర్షాలు అధికంగా పడ దం, కరువులు రావడం, సమతు ల్యత నశించి అనేక వ్యవసాయ పరమైన ప్ర కృతి అంశాలపై ప్రభావం పడకుండా ఉండాలంటే మొక్కలు నాటాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కోట్లాది మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకుందని, పిల్లలు, పెద్దలు, విద్యార్థులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. మొక్కలు నాటి పెంచడం తోపాటు హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉంచాలని ఆకాం క్షించారు.

## బీఎల్ఓలను సన్మానించిన సర్పంచ్



**వాస్తవం : అడ్డగూడూరు :**

కోటమర్తి గ్రామంలో సర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసిన బిఎల్ఓలను శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఎల్ఓలు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన గడువు లోపే సర్ ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మార్త నరేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను
వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్


# డ్రగ్స్,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**వాస్తవం : మనోహరాబాద్:**




డ్రగ్స్,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మండలంలోని పరికిబండ సర్పంచ్ మోతీబాయి లక్ష్మణ్ సింగ్ అన్నారు. డీజీపీ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు పరికిబండ గ్రామంలో నిర్వహించిన డాగ్ స్క్వాడ్ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోతీబాయి లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయం, గ్రామంలోని అన్ని కిరాణా దుకాణాల వద్ద ప్రజలకు భద్రత, అప్రమత్తత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, టల్లు, కిరాణా షాపుల వద్ద డాగ్ స్క్వాడ్ తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,విద్యార్థులు,పోలీసులు పాల్గొన్నారు.






# ఆగస్టు 13న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం

**ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టి ఏ జి ఎస్) జిల్లా కమిటీ డిమాండ్**

**వాస్తవం : చెన్నూర్ అర్బన్**



ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వారోత్సవాల నిర్వహించడానికి నిర్ణయించారు. అందులో భాగంగా చెన్నూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించడం ఈ ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాగాల రాజన్న ఎర్మ పున్నం మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారత్సవాల ముగింపు సభను చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి దసలి రైతులపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యాలు చేస్తుంటే ఈ నియోజకవర్గంలో ఉన్న మంత్రి వివేక్ కి ఎందుకు కనపడటం లేదని ప్రశ్నించారు తరతరాలుగా ఆధారపడి జీవిస్తున్న దసలీ మరియు పోడు రైతుల పై అటవీ అధికారులు దౌర్జన్యాలకు పాల్పడుతూ అక్రమ కేసులు పెడుతున్నారని అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఏనాడు కూడా పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గం. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసం గ్రామాలకు రోడ్డు కరెంటు విద్యా వైద్యం కోసం నిధులు కేటాయించవలసి ఉన్నప్పటికీ నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు. భవిష్యత్తులో ఆదివాసి హక్కుల సాధన కోసం, సంస్కృతిని కాపాడుకోవడానికి కొమరం భీం పోరాట స్ఫూర్తి తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన యుద్ధం చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడే గణేష్, కోర్తే సమ్మయ్య, కొండపల్లి వెంకటి, తలండి మల్లేష్‌లు పాల్గొన్నారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ళ ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**వాస్తవం : చిగురుమామిడి:**

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం చిగురుమామిడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు.బొమ్మనపల్లిలో 30 లక్షల రూపాయల వ్యయంతో పశువుల వైద్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి,16 లక్షల రూపాయల వ్యయంతో వివో మహిళా సంఘ భవన నిర్మాణం, చిగురుమామిడిలో 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రైమరీ వెటర్నరీ కేంద్రం అదనపు భవన గదుల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,మహిళలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఇతర వివో సంఘాలకు కూడా త్వరలో వివో భవనాలు మంజూరు చేసి నిర్మాణాలు చేస్తామన్నారు.మహిళా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో మహిళలకు పావలా వడ్డీ పైసలు  ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ క్యాంటీన్లు,సోలర్లు విద్యుత్ బస్సులు పెట్రోల్ బంకులు అనేక రకాలుగా మహిళల చేయూతకి సంబంధించిన పథకాలు అందిస్తుందన్నారు.అన్ని గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు ఉండాలని,మండలంలో మండల మహిళా సమైక్య భవనాలు ఉండాలని వాటిలో రోజు వారి కార్యక్రమాలు కొనసాగాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చాలా కాలంగా పెండింగులో ఉన్న వివిధ గ్రామాలను కలుపుతూ కనెక్టివిటీ రోడ్లలకు 29 కోట్లు,బ్రిడ్జిలకు 33 కోట్లు మంజూరు అయ్యాయన్నారు.ఇందుర్తి చిన్న ములకనూరు బ్రిడ్జి రెండు పెండింగులో ఉన్నాయని వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామన్నారు.కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి విస్తరణ నిర్మాణ పనులు జరుగు తున్నాయని,గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్,డిసీసీ ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్,డిసీసీ కార్యదర్శులు సాంబారి బాబు,బాడుకొలు దేవేందర్ రెడ్డి,మాజీ కార్యదర్శి చిటిమల్ల రవీందర్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మార్క రాజు కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిక్కులే



**వాస్తవం : రాజేంద్రనగర్**

నగరంలో చినుకు పడితే వాహనదారులు ఎదుర్కొనే చిక్కులు అంతా ఇంతా కాదు. శుక్రవారం సాయంత్రం పడ్డ వర్షానికి రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 281 వద్ద వద్ద నుండి అరాంఘర్ చౌరస్తా వరకు ఏర్పడిన ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాయంత్రం సమయాలలో ట్రాఫిక్ చక్రవ్యూహంలో చిక్కుకొని గమ్యస్థానాలకు వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుండ పోత వర్షాలు పడ్డప్పుడు వాహనదారుల బాధలు వర్ణనాతీతం. మరోపక్క కొద్దిపాటి వర్షానికి కూడా ట్రాఫిక్ రద్దీతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గమ్యస్థానానికి చేరుకోవడానికి ఎన్ని గంటల సమయం పడుతుందో కూడా తెలియని పరిస్థితులు దాపురించాయని వాహనదారులు ఉసూరుమంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాలలో వర్షం పడినప్పుడు ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే

# రైతులకు భరోసా

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు  తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు-7:**



శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక,యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు,పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తు తం సాగునీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మరో 15 రోజుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీ క్షించిన అనంతరం పరిస్థితులకు అనుగుణంగా సాగునీటి విడుదల పై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోకి వస్తున్న నీటి ప్రవాహాలను బట్టి అందు బాటులో ఉన్న ప్రతి జల వనరును నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మం త్రి తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని చెప్పారు.రాష్ట్రంలోని 1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పారదర్శకంగా,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.వ్య వసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యాచరణ ప్రణాళికను యథావిధిగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రత్యామ్నాయ పంటలకు అవసర మైన అన్ని రకాల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్ర తినిధుల సహకారంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఆగస్టు 15 తర్వాత వర్షపాతం మరింత తగ్గే అవకాశమున్నందున ప్రతి జిల్లాలో సాగునీటి సలహా సమావేశాలు నిర్వహించి నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమ త్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్దని స్పష్టం చేశా రు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని,అది మరింత పెరగకుండా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కంది,పెసర,మినుములు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని, పప్పుధాన్యాల విత్తనాల పంపిణీ కొనసాగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ వచ్చే నెల నుంచి ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశముందని నిపుణులు సూచిస్తున్నందున  ప్రణాళికలు, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరి సాగులో కనీసం 50 శాతం విస్తీర్ణాన్ని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పా మ్,పప్పుధాన్యాలు, కూరగాయలు,కంది,అలసందలు, పొద్దుతిరుగు డు,చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం అధికారులకు ఉంటుందని పేర్కొన్నారు.వనమహోత్సవం కింద నిర్దే శించిన మొక్కల నాటే లక్ష్యాలను పూర్తి చేసి, నాటిన మొక్కల సంర క్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.వీబీజీఆర్ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా ఈ వర్షాకాలంలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆదేశించారు.ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని,కొత్త చేయూత పెన్ష న్ల అర్హుల జాబితాను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిద్ధం చేసి వచ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి,నీటిపారుదల శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన నిర్మల్ జిల్లా విద్యాశాఖ

**చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి**

**చాత్ర యువ సంఘర్షణ సమితి నిర్మల్**

**జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్**

**నిర్మల్ జిల్లా : వాస్తవం**



నిర్మల్ జిల్లా కుబీర్ మండ కుప్టి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అక్రమ డిపటేషన్ వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతొంది.విద్యార్థులకు నష్టం కలుగుతున్నప్పటికీ జిల్లా విద్యాధికారి తీరు పలు అనుమానాలకు దారితీస్తుందిి.అని2025-26 విద్యా సంవత్సరం ముగింపు సమయంలో జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరవతో డిప్టేషన్ ఆర్డర్ను ఇవ్వడం చూస్తుంటే జిల్లా విద్యాధికారికి విద్యార్థుల భవిష్యత్తు ఏమైనా పర్వాలేదు ! తన స్వలాభమే ముఖ్యమైనట్టు వ్యవహరిస్తున్నరూ అని .గ్రామస్తులు విద్యావేత్తలు పాత్రికేయులు విద్యార్థి సంఘాలు పలుమార్లు కవిత అనే ఉపాధ్యాయురాలు పై ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాధికారి "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. అని చాత్ర యువ సంఘర్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ అన్నారు.గత పది రోజులలో అంతర్నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్ అలాగే కుప్టి ప్రధానోపాధ్యాయురాలు కవితపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా విద్యాధికారిని కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్దూరంగా ఉందని అన్నారు.కుబీర్ మండల విద్యాశాఖలో ఎన్నో ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తుండడం పలు అనుమానాలకు దారితీస్తుందని అన్నారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం అన్ని రకాలచర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ నిర్ణయాలను చూసి చూడనట్టు నిర్మల్ జిల్లా విద్యాశాఖ వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుబీర్ మండల విద్యాశాఖ అధికారిపై అంతర్నీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుభాష్ అలాగే కుప్టి ప్రధానోపాధ్యాయులు కవితపై అదేవిధంగా సిఆర్పిలు ఎంఐఎస్ అకౌంట్లోకి ప్రభుత్వ పాఠశాలల నిధులను దారి మళ్లించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మండల విద్యాధికారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని చాత్ర యువ సంఘర్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ డిమాండ్ చేశారు.

# గబ్బర్ సింగ్' రమేష్ చికిత్సకు మెగా బ్రదర్స్ 10 లక్షల ఆర్థిక సాయం





**వాస్తవం : స్టేట్ కల్చరల్ బ్యూరో :**

బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడ్డ గబ్బర్ సింగ్ నటుడు రమేష్ ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి 3 లక్షలు,పవన్ కల్యాణ్ 5 లక్షలు , నాగబాబు 2 లక్షలు మెగా బ్రదర్స్ 10 లక్షలు వీరితో సహా పలు వురు సినీ ప్రముఖులు రమేష్ చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.గబ్బర్ సింగ్తో పాటు పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పిం చిన రమేష్ గత నెలలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడడంతో కుటుంబ సభ్యులు అతనిని వెంటనే అపోలో ఆస్ప త్రికి తరలించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఈ విషయం తెలుసుకున్న మెగా స్టార్ చిరంజీవి రమేష్ కు అండగా నిలిచారు.వాళ్ల కు టుంబ సభ్యులను కలిసి చికిత్స ఖర్చుల కోసం రమేష్ సతీమణికి తన తరఫున రూ. 3 లక్షల చెక్కును అందజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం ద్వా రా కూడా అవసరమైన సహాయం అందేలా చేస్తానని రమేష్ కుటుంబ సభ్యులకు హా మీ ఇచ్చారు మెగాస్టార్ చిరంజీవి.ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం రమేష్ కుటుం బానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. అలాగే మరో మెగా బ్రదర్ నాగ బాబు మరో రూ. 2 లక్షల చెక్కును అందించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా రమేష్ ఆస్పత్రి లో చేరినప్పటి నుంచి అతనికి అన్ని విధాలా అండగా నిలుస్తోంది గబ్బర్ సింగ్ గ్యాంగ్ టీమ్. రమేష్కు కావాల్సిన అవసరాలను సమకూరు స్తున్నారు. అలాగే అతని ఫ్యామిలీ కి ధైర్యం చెబుతున్నారు. మరి అభిమానుల ప్రార్థ నలు ఫలించి గబ్బర్ సింగ్ రమేష్ త్వరగా కోలుకోని మళ్లీ మామూలు మనిషి కావాని, సినిమాల్లో నటించాలని అందరమూ కోరుకుందాం.

# వ్యసన రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**ఎమ్మెల్యే నాయిని మద్దతు**



**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా :** బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం" పోస్టర్ను శుక్రవారం ఉదయం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి "నశా ముక్త్ భారత్ అభి యాన్ (వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర)"లో భాగంగా వ్యసనాల నిర్మూలనకు కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ మద్యం, మాదకద్ర వ్యాలు, పొగాకు వంటి వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమా జంపై కూడా తీవ్ర ప్ర భావం చూపుతున్నాయని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉం డి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బ్రహ్మ కుమారీస్ దీఖ విమల, శోభ, కల్పన, అనిల్, రాఘవ చారి, శ్యామ్, అరుణ్ పాల్గొన్నారు.

# 10న చలో ఇందిరా పార్క్ను విజయవంతం చేయండి

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం మహా నిరసన**

**వాస్తవం : మంథని**



దళిత క్రైస్తవులకు జరుగుతున్న చారిత్రాత్మక అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న "చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ తాళ్లపల్లి జాషువా పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు సమీపంలో "చలో ఇందిరా పార్క్" పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ తాళ్లపల్లి జాషువా మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులను హరించిన రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చిన ఆగస్టు 10వ తేదీన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ మహా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజు పాల్గొంటారని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు దశాబ్దాలుగా జరుగుతున్న వివక్షను తొలగించి, ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హోదా సాధనే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ మహా నిరసన సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అంకరి కుమార్, పాస్టర్ గంగరాజు, పాస్టర్ ఎం రాజకుమార్, పాస్టర్ మచ్చ డేవిడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110


# బిడీఎల్ను సందర్శించిన గీతం విద్యార్థులు

**క్షిపణి సాంకేతికపై ప్రత్యక్ష అవగాహన**

**వాస్తవం : పటాన్ చెరు**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల విద్యార్థులు, భారతదేశంలోని ప్రముఖ రక్షణ ఉత్పాదక సంస్థలలో ఒకటైన భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ను సందర్శించి, భారతదేశపు అధునాతన క్షిపణి సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహనతో పాటు విలువైన పారిశ్రామిక అనుభవాన్ని పొందారు. ఈ పర్యటన సందర్భంగా, విద్యార్థులు ఆధునిక క్షిపణి సాంకేతికతలపై ఒక విజ్ఞానదాయక సదస్సులో పాల్గొన్నారు. అలాగే వారికి మిలన్, కొంకుర్స్, ఇన్వర్, కొంకుర్స్-ఎం వంటి ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి వ్యవస్థల గురించి బీడీఎల్ అధికారులు పరిచయం చేశారు. అంతే కాకుండా, అస్త్రా గగనతల క్షిపణి, దానిని ఎస్.యూ-30, మిరాజ్ యుద్ధ విమానాలలో అనుసంధానించడం గురించి తెలుసుకునే అవకాశం కూడా వారికి లభించింది. గీతం విద్యార్థి బృందం బీడీఎల్ లోని ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాన్ని పర్యటించి, అక్కడ అత్యంత కచ్చితత్వంతో కూడిన సీ.ఎన్.సీ. మెషిన్లు, కీలకమైన క్షిపణి భాగాల ఉత్పత్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొంకుర్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థ ప్రత్యక్ష ప్రదర్శన, క్షిపణి అసెంబ్లీ విభాగాన్ని సందర్శించడం ద్వారా, అధునాతన క్షిపణి వ్యవస్థల తుది అసెంబ్లీ, మోహరింపు యంత్రాంగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగింది. రక్షణ ఇంజనీరింగ్, ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలపై విద్యార్థుల అవగాహనను గణనీయంగా పెంచింది. అదే సమయంలో, తరగతి గది అభ్యాసాన్ని పారిశ్రామిక అనుభవంతో అనుసంధానించడం ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయంతో జరిగిన ఈ పారిశ్రామిక పర్యటన, 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులకు భారతదేశపు స్వదేశీ క్షిపణి ఉత్పాదక సాంకేతికతలు, అధునాతన రక్షణ ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గీతం విద్యార్థి బృందాన్ని బీడీఎల్ మానవ వనరుల విభాగాధిపతి గంగయ్య స్వాగతించగా, అదే విభాగానికి చెందిన శిక్షణాధికారి నందిని, ఇతర అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి బీడీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నాగేశ్వరరావు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సమష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బీడీఎల్ యాజమాన్యం, సాంకేతిక నిపుణులు చూపిన





ఆత్మీయ ఆతిథ్యానికి, అలాగే విద్యార్థులకు సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించినందుకు గీతం బృందం కృతజ్ఞతలు తెలియజేసింది. పారిశ్రామిక సందర్శనను విజయవంతంగా నిర్వహించి, భారతదేశ రక్షణ సాంకేతిక రంగంలో అనుభవపూర్వక అభ్యాసానికి వీలు కల్పించినందుకు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ను ప్రత్యేకంగా అభినందించారు.

# నేతన్నలకు చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరా మహిళా శక్తి చీరలతో ఉపాధి**

**త్రిఫ్ట్, బీమా పథకాలతో కార్మిక కుటుంబాలకు భరోసా**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్లలో జాతీయ చేనేత దినోత్సవం**

**వాస్తవం : సిరిసిల్ల**

నేతన్నలకు చేతినిండా పని కల్పించి, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం సిరిసిల్ల కోర్టు నుంచి పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహం వరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంబించి.. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిరిసిల్ల చేనేత, వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. సిరిసిల్లలోని నేతన్నలు, కార్మికులు, ఆసాములు, యజమానులకు సంవత్సరంలో సుమారు ఎనిమిది నెలల పాటు పని కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత సంవత్సరం 6 కోట్ల 70 లక్షలకు పైగా మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 4 కోట్ల 50 లక్షల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. త్వరలో మరో కోటి 50 లక్షలకు పైగా మీటర్లకు ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు,ఇతర అవసరాలకు సంబంధించిన వస్త్రాల ఉత్పత్తి ద్వారా కూడా స్థానిక నేతన్నలకు పని కల్పిస్తున్నామన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించిన రూ.400 కోట్లకు పైగా బకాయిలలో రూ.350 కోట్లకు పైగా చెల్లించి నేతన్నలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. 2025--26 సంవత్సరానికి సంబంధించిన చీరల బిల్లుల్లో 80 శాతం చెల్లించామని, మిగిలిన 20 శాతం కూడా త్వరలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూదాన్ పోచంపల్లిలో వస్త్రాల బకాయిల చెల్లింపుపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమం కోసం త్రిఫ్ట్ పథకం ద్వారా కార్మికుల పొదుపునకు ప్రభుత్వం సమానంగాచేయూతనిస్తోందన్నారు. నేతన్నల బీమా పథకం ద్వారా ఇప్పటివరకు సిరిసిల్లలో 129 మందికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులకు రూ. 25 కోట్ల మేర రుణమాఫీ చేయడంతో పాటు లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. పవర్‌లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 25 హెచ్‌పీ వరకు పవర్ లూమ్‌లకు యూనిట్‌కు రూ.2 సబ్సిడీ అమలు చేయడం వల్ల మూతపడిన అనేక పవర్‌లూమ్‌లు తిరిగి ప్రారంభమయ్యాయని తెలిపారు. దీంతో యజమానులు, ఆసాములు, కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. చేనేతకు ప్రసిద్ధి చెందిన సిరిసిల్ల జిల్లాలో నేతన్నలను ఆర్థికంగా బలోపేతం





చేయడంతో పాటు వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. రైతన్నలు, నేతన్నలు సహా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్ డిఓ శ్రీధర్ బాబు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్ టైల్స్ ఏడీ సంతోష్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికులు, పాల్గొన్నారు.

# మరోసారి పరమత సహనాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**రూ.25 లక్షల సొంత నిధులతో**

**చోటి మసీదు భవన నిర్మాణానికి అండ**

**వాస్తవం : పటాన్ చెరు**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంజి రోడ్డు లో గల చోటి మసీదు ప్రార్థన స్థలానికి చెందిన స్థలంలో 25 లక్షల రూపాయల సొంత నిధులతో భవనాన్ని నిర్మించి మసీదు నిర్వాహకులకు అందించారు.. ఈ మేరకు శుక్రవారం మత పెద్దల సమక్షంలో భవనాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోటి మసీదు ఆర్థిక అవసరాలు తీర్చడంలో నూతన భవనం సహాయకారిగా ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అన్ని మతాలు శాంతి, ప్రేమ,మానవత్వాన్నే బోధిస్తాయని అన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవించడం ప్రజాప్రతినిదిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో జీవించే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయ



డమే తన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందించడంలో భాగంగా నేటి వరకు సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు, 100కు పైగా మసీదులు, 20 కి పైగా చర్చిలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, మొయిజుర్ రెహ్మాన్, ఇక్బాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ ప్రకటించి,డిఏ విడుదల చేయాలి

**డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణారెడ్డి**

**నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన**



**వాస్తవం : హుస్నాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఇవ్వాల్సిన డి ఏ, పిఆర్సీ లను ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నదని డీటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ఇవ్వాల్సిన డిఏ, పిఆర్సీ లను కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం ఇవ్వకపోగా మూడు నెలలుగా ప్రీమియం తగ్గించి ఇప్పటివరకు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. వెంటనే ప్రభుత్వం పిఆర్సీ ప్రకటించి ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ విడుదల చేయాలని, 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేనిచో దశలవారీగా పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

# సంస్కృతి సంప్రదాయాల పద్ధతిలో బోనాల వేడుకలు

**ప్రత్యేక ఆకర్షణ నిలిచిన విద్యార్థులు**

**నిర్మల్ జిల్లా : వాస్తవం ప్రతినిధి ఆగస్టు 7**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్‌లో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు బోనాల పండుగాలో విద్యార్థులు బోనాల వేషధారణలో పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా చేశారు ఆషాడం మాసం తెలంగాణ ప్రజలకు సంస్కృతి సంప్రదాయాల ప్రతికగా నిలిచే పవిత్రమైన మాసమని రాష్ట్ర వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణంలో భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వేషంలో విద్యార్థులు అలంకరణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజిఏం కామినేని ప్రసాద్ పాఠశాల ప్రిన్సిపల్ డి రమేష్ ఏవో రవికుమార్ ఏడి రాజశేఖర్ జెడ్ సి ఓ సంధ్యారాణి శ్రావణి వైస్ ప్రిన్సిపల్ జడ్ సి ఓ నరేష్ ,కళ్యా





ణి, వరలక్ష్మి లు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# ఎస్‌టిపిపిలో వార్షిక బహుళ-శాఖల మాక్ డ్రిల్ విజయవంతం

### అత్యవసర పరిస్థితులకు సంసిద్ధతను పరీక్షించిన భద్రతా బలగాలు

**వాస్తవం : జైపూర్**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో వార్షిక బహుళ–శాఖల మాక్ డ్రిల్‌ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై విన్యాసాలను పరిశీలించారు. పరిపాలనా భవనంలో యాజమాన్య అధికారులను బందీలుగా తీసుకున్నట్టు ఒక కల్పిత అత్యవసర పరిస్థితిని సృష్టించి, భద్రతా బలగాలు మరియు అత్యవసర సేవల విభాగాలు ఎలా స్పందిస్తాయనే అంశంపై ఈ విన్యాసాన్ని చేపట్టారు. అత్యవసర సమయాల్లో భద్రతా బలగాల సంసిద్ధత, వేగవంతమైన స్పందన, పరస్పర సమన్వయం మరియు సమాచార వ్యవస్థల సమర్ధతను మెరుగుపరచడమే ఈ మాక్ డ్రిల్ ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ, ఇలాంటి బహుళ–శాఖల మాక్ డ్రిల్లులు ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగంగా,సమర్థవంతంగా స్పందించేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. వివిధ శాఖల మధ్య సమాచార మార్పిడి, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ విన్యాసాల్లో





సీఐఎస్ఎఫ్, తెలంగాణ పోలీసు శాఖ,ఎస్‌సీసీఎల్ రెస్క్యూ టీమ్, ఎస్‌డీఆర్ఎఫ్ , ఎస్‌టీపిపి ఫైర్ ఒ సేఫ్టీ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొని తమ విధి నిర్వహణ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. బందీలను విడిపించడం, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స, అగ్నిమాపక చర్యలు, ఖాళీ చేయించే ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, ఏజీఎం వి.వి. సుధాకర్ రెడ్డి, చీఫ్ ఆఫ్ ఓఎం కె.శివ ప్రసాద్, జైపూర్ ఎస్.ఐ. భూమేష్, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్లాంట్ భద్రత, ఉద్యోగుల రక్షణ విషయంలో ఇలాంటి సాధనలు తప్పనిసరి అని అధికారులు తెలిపారు.

# బీరంగూడ డివిజన్లో 8.55 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**వాస్తవం : అమీన్ పూర్**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని..ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ. 8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా,వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ



అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉమ్మడి గాజులరామారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్,**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉమ్మడి గాజులరామారం డివిజన్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం ముఖ్య సలహాదారులు, జీహెచ్ఎంసీ 129 సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



చేనేత వస్త్రాల ప్రత్యేకత, వాటి గొప్పతనాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గాజులరా మారం పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ మచందర్, ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, ఉపాధ్యక్షులు బద్రి, ఆవిడపు సతీష్, కార్యదర్శులు మోకుల శంకర్, గోంటెల శ్రీనివాస్, కుల పెద్దలు ఆంజనేయులు, దామోదర్, ఈశ్వర్ ప్రసాద్, సాయి కిరణ్, దేవరపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీని పరిశీలించిన అధికారులు

### మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి



**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను శుక్రవారం మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ రాజు నరసింహ,పంచాయతీ సెక్రటరీ ప్రియాంక లతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రాతిమా సింగ్ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో గృహ నిర్మాణానికి కావలసిన మౌలిక వసతుల కల్పనకు వివరాలు స్వీకరించి జిల్లా అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఎంపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగి రామిరెడ్డి,పాలకవర్గ సభ్యులు,అధికారులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై కత్తులతో దాడి






**వాస్తవం : అమీన్‌పూర్**

అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ శ్రీరామ్‌నగర్ కాలనీలో యువకుడిపై కత్తులతో దాడి ఘటన కలకలం రేపింది. మిత్రుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన బండారి అరవింద్ పై సుమారు పది మంది వ్యక్తులు కత్తులతో దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీసీ కెమెరాల ఆధారంగా నిం దితులను గుర్తించిన పోలీ సులు కొంతమందిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత వడ్డెర సం ఘం నాయకులు పోలీ సులను కోరారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల దృశ్యాల ను పరిశీలించి నిందితులను గుర్తించామని అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవి, ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వేముల దశరథ్, ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వేముల మధుసూదన్, నాంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు వల్లపు మల్లికార్జున్ తదితరులు పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



వాస్తవం



# సాహిత్యంలో స్వాతంత్రకాంక్ష రగిలించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజారత్నం

**వాస్తవం : వేములవాడ**

సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియా వాసి, జాతీయ గీత సృష్టికర్త, గీతాంజలి రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్ 85 వ, వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో శుక్రవారం ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేములవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ ... నోబెల్ బహుమతి అందుకున్న తొలి ఆసియా వాసిగా గుర్తింపు పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్ తాను బెంగాలీ భాషలో రాసిన భక్తి గీతాలను ఆంగ్లంలోనికి అనువదించి గీతాంజలి అని పేరు పెట్టారని, దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా పోరాటం చేశారని, కొందరు బ్రిటిష్ పై తిరగబడి పోరాటం చేస్తే, మాతృభూమికి దాస్యవి ముక్తి కలిగించడానికి మరికొందరు తమ రచనలు, కవితలు ద్వారా ప్రజల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారని గుర్తు చేశా



రు.రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరని, ఠాగూర్ దేశభక్తి గేయాల తో ప్రజల్లో 'విశ్వకవి' అని పిలుస్తారని, ఠాగూర్ ఆగస్టు 7, 1941 న తుదిశ్వాస విడిచారని, ఆయన వర్ధంతి సందర్భం గా ఆ మహాకవి సాహిత్య వారసత్వాన్ని స్మరించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు విక్కుర్తి లక్ష్మీనారాయణ, సి ఆర్ పి నగేష్, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యా యురాలు లిక్కిడి మంజుల,పులి శారద,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు, ప్రహరీ గోడలు

## బాధితులను పరామర్శించిన జీపీవో రజని



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వర్షాలతో కోరుతున్న పా త ఇండ్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేం ద్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా మిరియాలు కార్. లింగు భాయ్, కారం వినోద్‌ల ఇళ్ల ప్రహరీ గోడలు కూలి పోయాయి.సంఘటన విషయం తెలుసుకున్న జీపీవో రజని బాధితుల ఇళ్లను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా కూలిన గోడల పరిస్థితిని పరిశీలించి, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం.బాధితులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, చేన్ని బాబు, గుర్రపు రా ములు తదితరులు పాల్గొన్నారు. భారీ వర్షాల వల్ల ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని వారు కోరారు.

# ఘనంగా ఆషాడమాష బోనాల పండుగ వేడుకలు

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరి ధిలోని రాజా నగర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సంగం అర్పిత వీరా రెడ్డి హాజరయ్యారు.పాఠశాల ప్రాంగణాన్ని రంగురం గుల ముగ్గులు, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థు లు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా నిర్వహించారు.విద్యార్థినులు పసుపు, కుంకుమలతో అలంక రించిన బోనాలను తలపై మోసుకుని భక్తిపూర్వకంగా ఊరే గింపు నిర్వహించారు. పోతురాజు వేషధారణలో విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. బోనా ల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల గు రించి పాఠశాల ఉపాధ్యాయులు రాజు,వకుళలు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాటలు,నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు బోనా ల పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల విలువను తెలుసుకొని, వాటిని పరిరక్షించాల్సిన అవసరాన్ని గ్రహించా రు.అలాగే మండలంలోని చెక్కపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో చెక్కపల్లి,అచ్చన్న పల్లి,ఎదురుగట్ల, కొండన్నపే ట గ్రామ విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బోనాల పండుగలో పాల్గొని చెక్కపల్లి లోని పోచమ్మ అమ్మవా రికి,ఎల్లమ్మ అమ్మవారికి, పెద్దమ్మ అమ్మవారికి బోనాల మొ క్కులు చెల్లించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు ఎస్ శ్రీధరాచారి,దూస సంతోష్,రేపాక రవి,కొట్టె రాజు, పెంట సురేష్, సిహెచ్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.






# కుచారం గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**నేరాల నియంత్రణ,వాహనాల కదలికలపై నిరంతర నిఘా**

**ఐటీసీ సహకారంతో భద్రతా వ్యవస్థ బలోపేతం**

**ప్రజలు డ్రగ్స్,సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,ఐపీఎస్**

**వాస్తవం : మనోహరాబాద్**

సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ,నేరస్తుల గుర్తింపు,ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస్ రావు తెలిపారు.ఇందులో భాగంగా ఐటీసీ కంపెనీ సహకారంతో కుచారం గ్రామం,బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు,2 ఏఎన్‌పీఆర్ కెమెరాలను శుక్రవారం ఎస్పీ శ్రీనివాస్ రావు,డీఎస్పీ నరేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.మనోహరాబాద్ మండలం లోని కుచారం గ్రామంలో ఎస్ఐ సుభాష్ గౌడ్,స్థానిక సర్పం చ్ రాజనాల చిత్రా రఘుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స మావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మం ది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు.గ్రామానికి వచ్చే వాహనాల రాకపోకలపై నిరంతరం నిఘా ఉంచేందుకు కెమె రాలు ఉపయోగపడతాయని తెలిపారు.నేరాలు జరిగిన పుడు నిందితులను గుర్తించడంతో పాటు దర్యాప్తులో కీలక ఆధారా లను సేకరించేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు ఎం తగానో దోహదపడతాయన్నారు.అనుమానాస్పద వ్యక్తులు,వా హనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు నేరాలు జరగ కుండా ముందస్తు నిరోధక చర్యలు చేపట్టేందుకు సీసీ కెమె రాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే అవకాశం ఉం టుందని,అనుమానాస్పద లేదా నేరాలకు సంబంధం ఉన్న వాహనాలను గుర్తించడంలో ఈ సాంకేతికత పోలీసులకు ఉపయోగపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు.యువత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ విని యోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని,మాదకద్ర వ్యాల అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమా చారం తెలిస్తే 1908కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమా చారం అందించాలని కోరారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అలాగే ఓటీపీ,పిన్,పాస్‌వర్డ్,బ్యాంకు ఖాతా వివరాలను గోప్యంగా ఉంచి,గుర్తుతెలియని లింకులను తెరవవద్దని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు .ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉప యోగకరమని,మరిన్ని ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటుకు ప్రజ లు,వ్యాపారులు,సంస్థలు ముందుకు రావాలని ఎస్పీ కోరారు. కుచారం,బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో కెమెరాల ఏర్పా





టుకు సహకరించిన ఐటీసీ కంపెనీ యాజమాన్యాన్ని ఎస్పీ అ భినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ లు వెంకట రాజా గౌడ్,సందీప్ రెడ్డి,గ్రామ సర్పంచ్,పాల కవ ర్గ సభ్యులు,ఐటీసీ మేనేజర్ ఆనంద్,స్థానికులు పాల్గొన్నారు..

# దేశభక్తి పెంపొందించడమే 'హర్ ఘర్ తిరంగా' లక్ష్యం

**బిజెపి మండల అధ్యక్షులు మొకిలె విజేందర్**

**మండల కార్యదర్శి, మహిళా మోర్చా అధ్యక్షురాలి ఎన్నిక**

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా " కార్యక్రమం విజయవంతనికి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ..ప్రతి భారతీయునిలో దేశభక్తి భావాన్ని మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీసుకొని ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసేలా కృషి చేయాలని సూచించారు. ఈ నెల 9, 10 తేదీల్లో ప్రతి ఇంటికి జాతీయ పతాకాలను పంపిణీ చేయాలి. అదే రోజు ప్రతి కార్యకర్త తమ వాట్సాప్ డీపీ, ఫేస్బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఖాతాల్లో జాతీయ పతాకాన్ని ప్రొఫైల్ ఆగస్ట్ 11 నుంచి 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో భారీ ఎత్తున తిరంగా యాత్రలు నిర్వహించాలని,ప్రతి నాయకులు, కార్యకర్త తమ నివాసాలపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించాలని,ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో మండల కార్యదర్శిగా ఏగోలపు గణేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పీసరి మంజుల, బాత్ కన్వీనర్గా





గంగాధర మంజుల లను నియమించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, మండల ఉప అధ్యక్షులు మాట్కం మల్లేశం మండల కార్యదర్శి బద్దం తిరుమల్ రెడ్డి, జిల్లా మహిళా నాయకులు మంత్రి సంతోష, తుమ్మల రాజవ్వ, బింపెల్లి శోభ, మండల యూత్ మోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్,చింతకుంట సాగర్,పాటి సుధాకర్, సీనియర్ నాయకులు చిలుముల హమ్మయ్య చారి, పతిపాక శ్రీనివాస్, గంగాధర సురేష్,కార్యదర్శి,అయోధ్య పర్శరాములు,సిరికొండ తిరుపతి,తీపిరెడ్డి మనోహర్ రెడ్డి,బద్దం తిరుమల్ రెడ్డి ముకేష్, సింగం రాకేష్, మల్లేశం, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూల్చడంతో పాటు అరెస్టులు చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట సర్వేనెంబర్ 348 /1 లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వెంటనే వాటిని కాపాడాల్సిందిగా నేడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మార్వోకు జగద్గిరి గుట్ట 348/1 లో జాంబవంతుని గుడి స్థలంలో గతంలో కూల్చివేసినప్పటికీ మళ్లీ మళ్లీ నిర్మాణాలు సాగుతున్నాయని, ఇలాగా అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని కావున కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్థలాలను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వెంటనే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో వెళ్లే ప్రమాదం ఉందని దానివల్ల భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూమి అనేది లేకుండా పోతుందని అన్నారు. రాజీవ్ గృహకల్ప లోని షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించిన భూమిని కూడా పట్టా



లు ఉన్నాయని నెపంతో ఆక్రమించుకుంటున్నారని ఆ పట్టాలు నిజమో కావో తెలుసుకొని ఫేక్ పట్టాలో సూచించిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, సోమయ్య నగర్ సలాసర్ స్థలం అనుకొని చిన్న ప్లాట్లుగా చేసి అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుందని, వేద పాఠశాల నుండి వెళ్లే దారి పక్కన స్థలాలు కూడా ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే వాటిని కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి రాములు ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానందలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన పలుకు గడ్డ గ్రామ యువత

**మృతురాలి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం**

**బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలంలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన తన్నీరు రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామ యువత మానవత్వాన్ని చాటుకుంది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యువత సభ్యులు వారి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం యువత తరపున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ రామవ్వ మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎలాంటి అవసరం



వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య, రిపోర్టర్ రామచంద్రం, ఎల్మ వెంకటేష్, లింగాల నర్సింలు, నర్ర నారాయణ, గుర్జకుంట రమేష్, దాసరి కనకయ్య, పిట్టల యాదయ్య, చెక్కల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండేటి యాకయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు పరామర్శ

**75 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేత**



**వాస్తవం : వర్ధన్నపేట**

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్కు చెందిన కొండేటి యాకయ్య (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 3వ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు ఆధ్వర్యంలో నాయకులు యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి 75 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుజ్జ వీర రాఘవరావు మాట్లాడుతూ.. యాకయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీతో పాటు వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి డా. కొండేటి శ్రీనివాస్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండేటి సుధాకర్, 11వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైస వీరేందర్, 3వ డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బేట బాబు, బాల్లే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా చర్లపల్లి చెరువు సుందరీకరణ

**అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మేడిపల్లి : వాస్తవం :**

చర్లపల్లి చెరువులో కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో జరుగుతున్న పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్, లైటింగ్, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువుల పరిరక్షణ, సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. చర్లపల్లి చెరువు అభివృద్ధి పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం, వినోద సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


## వెంకటరమణ హిల్స్ కాలనీలో
# శ్రీ శ్రీ పోచమ్మ ప్రథమ వార్షికోత్సవాలు

**భారీగా తరలివచ్చిన మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో**

**వరలక్ష్మీ వ్రత మహోత్సవాలు**

**మేడిపల్లి : వాస్తవం**

మేడిపల్లి పర్వతాపూర్ పరిధిలోని వెంకటరమణ హిల్స్ కాలనీలో గల శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.కాలనీ అధ్యక్షుడు చిలుముల జగదీష్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కె.వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వరలక్ష్మీ వ్రత మహోత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉదయం 6 గంటల 1 నిమిషానికి ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అమ్మవారికి అభిషేకం,మండపారాధన, కలశారాధన,నిత్య పూజలు,చండీ హవనం,శిఖర సంప్రోక్షణ, తీర్థప్రసాద పంపిణీ,ఆశీర్వచనం తదితర విశేష పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులు పెద్ద సంఖ్య



లో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ప్రథమ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని సుందరంగా అలంకరించగా,భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాణిజ్య పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలి

**కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో రాష్ట్ర మంత్రులు**

**ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు**

**నిర్మల్ జిల్లా : వాస్తవం**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని రైతులను వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ద్వారా రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జూపల్లి కృష్ణారావు పలు సూచనలు చేశారు. వర్షాకాలం కావడంతో వనమహోత్సవాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా అభివృద్ధికై ప్రతి అధికారి తోడ్పడాలని అన్నారు. ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డును పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని తాగునీటి కొరత రాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి నాటిన ప్రతిమొక్క జియో ట్యాగ్ పూర్తిచేయాలని ఆదేశించారు అనంతరం జిల్లాల వారీ



గా వర్షపాతం పంట నీటి లభ్యత అంశాలను గురించి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సమావేశానంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మన మహోత్సవాల లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులకు నీటి వినియోగం పంటలు ఎంపికపై అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు కిషోర్ కుమార్ డి ఎఫ్ఓ సుశాంత్. బోబాడే. వీఆర్వో రాథోడ్ రమేష్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్ డీఈవో భోజన్న జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ ఉద్యానవన శాఖ అధికారి రమణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



## మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

**వాస్తవం : హుస్నాబాద్ :**

తల్లిపాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 11 వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్-6 అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై మాట్లాడారు. శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమైనవని తెలిపారు. తల్లిపాలతో శిశువు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,తల్లిపాలు బిడ్డ బరువు, ఎత్తు ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకు తల్లి పాలు పట్టాలన్నారు.వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి ఏడో తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించునున్నట్లు ఈ మేరకు 11 వార్డు అంగన్ వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో వార్డు గర్భిణీలు, బాలింతలు,మహిళలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్ వాడి విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల స్వరూప, బూరుగు లత, కొండ రజిత, అంగన్వాడీ టీచర్ సునీత, ఆయా లక్ష్మి, వార్డు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్‌లో జూబ్లీ హిల్స్ ఇన్స్పెక్టర్ పై రేప్ కేసు నమోదు

**వాస్తవం : పటాన్ చెరు**



అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరెడ్డిపై రేప్ కేసు నమోదు చేశారు. జయలక్ష్మి నగర్లో నివాసముంటున్న ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం గతంలో కుటుంబ తగాదాల విష యంలో పోలీస్ స్టేషన్కు వెళ్లిన సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఒక ఇన్స్పెక్టర్ తనకు న్యాయం చేస్తానని నమ్మబలికి తన సమ్మతి లేకుండా లైంగికంగా వేధించి దాని ఫలితంగా గర్భం దాల్చిన తర్వాత బలవంతంగా గర్భస్రావం చేయించాడని అదేవిధంగా తాను పిలిచినప్పుడల్లా రావాలని బెదిరించడంతోపాటు దాడి చేసి గాయపరచడని తన వద్ద నుండి డబ్బులు తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. భాది తురాల ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన పోలీసులు. సీఐ శ్రీనివాసులు రెడ్డి పై కేసు నమోదు. ఇప్పటికే లైంగిక వేధింపుల తో సీఐ శ్రీనివాసులు రెడ్డిని సస్పెండ్ చేసిన సీపీ సజ్జనార్. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో భాదితురాలు స్టేట్మెంట్ రికార్డ్ చేసిన పోలీసులు.

**గ్రామీణ రహదారులు వంతెనల అభివృద్ధికి**

# నిధులు మంజూరు

**రూ. 33.70 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు**

**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 33.70 కోట్లు మంజూరు చేసింది. ఇందులో కోహెడ మండలంలోని 10 పనులకు రూ. 7.20 కోట్లు, హుస్నాబాద్ మండలంలో 2 పనులకు రూ. 3.50 కోట్లు, అక్కన్నపేట మండలంలో 3 పనులకు రూ. 4.30 కోట్లు, చిగురు మామిడి, సైదాపూర్ మండలాల్లో మొత్తం 8 పనులకు రూ. 11 కోట్లు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. హుస్నాబాద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ రోడ్లు వంతెనల నిర్మాణాల మంజూరు కు కృషిచేసిన మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.


